



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 75

పేజీలు : 4 వెల రూ.4/-

**Circulated by :** Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 26 జూలై 2025


## మార్గదర్శులుగా ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులు

- బంగారు కుటుంబాలకు సాయం అందించాలని నిర్ణయం
- 'జీరో పావర్టీ పీ4' సమీక్షలో వెల్లడించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసిరావాలని ఆకాంక్ష
- రాష్ట్రంలో ఇప్పటివరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత



**అమరావతి, కలంకౌంటర్ :** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంకల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను కూడా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు...శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై జరిగిన సమీక్షలో అధికారులకు స్పష్టం చేశారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా భాగాస్వాములు అవుతారని చెప్పారు. అందరిలో చైతన్యం నింపేలా... మరింత మంది సంపన్నులు మార్గదర్శులుగా ముందుకు వచ్చేలా తన నిర్ణయం దోహద పడుతుందని అన్నారు. పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని, పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. దీనిని విజయవంతం చేసేందుకు అత్యుత్తమ విధానాలను అన్ని చోట్లా అమలు చేసి చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా... వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలని నిర్దేశించారు. ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలని చెప్పారు. అలాగే కార్పొరేట్ సంస్థలు దీనికి కలిసి వచ్చేలా చూడటంతో పాటు వారితో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలని నిర్దేశించారు. పీ4 కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు రాష్ట్రస్థాయిలో దాతలు ముందుకు వస్తే వారిచ్చే నిధుల కోసం కామన్ ఫండ్ ఏర్పాటు చేయాలని, దాని ద్వారా బంగారు కుటుంబాలకు సాయం అందించవచ్చని సీఎం స్పష్టం చేశారు.

**ఆగస్ట్ 10లోగా పీ4 ప్రాధాన్యతల సర్వే:** 'బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను ఆగస్ట్ 10లోగా పూర్తి చేయాలి. మార్గదర్శులు అందించే ఆర్థిక, ఆర్థికేతర సాయంపై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. ప్రతీ మార్గదర్శికి అధికారులు నమ్మకాన్ని కలిగించాలి. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాలు, మార్గదర్శుల వివరాలు సరిగ్గా నమోదు చేసినప్పుడే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. పీ4 నిర్వాహకులు, బంగారు కుటుంబాలకు ఆన్‌లైన్ ద్వారా అవగాహన కల్పించాలి.' అని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు.

**మార్గదర్శులుగా 57,503 మంది నమోదు :** ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు' దత్తత తీసుకునేలా చూడాలని మరోసారి అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని...మొత్తం లక్ష్యం నెరవేరాలంటే మరో 2 లక్షల మంది మార్గదర్శుల అవసరం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని..విశాఖపట్నం జిల్లా ఈ విషయంలో చివరిన ఉందని వెల్లడించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ మెసేజ్ రూపంలో సమాచారం ఎప్పట ికప్పుడు అందిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా, ఇతర ప్లాట్ ఫామ్‌ల ద్వారా పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తలపె ట్టిన డిజిటల్ ప్రమోషన్ కార్యకలాపాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**3 విధానాల్లో జీరో పావర్టీ పీ4 అమలు :** 3 విధానాల్లో జీరో పావర్టీ పీ4ను అమలు జరుగుతోంది. బంగారు కుటుంబాన్ని మార్గదర్శి దత్తత తీసుకోవడం, వారికి ఆర్థికేతర సాయాన్ని అందించటం మొదటి విధానం. దీనికి కాలపరిమితి అంటూ ఏమీ ఉండదు. రెండో విధానంలో 'ఫండ్ ఏ నీడ్', దీని కింద ఎవరికైతే ఆర్థిక అవసరాలు ఉంటాయో వారికి నగదు సాయం అందించేలా కార్యాచరణ రూపొందించారు. అయితే దీనికి కాలపరిమితి ఉంటుంది. మూడో విధానంలో గ్రామాలను, మండలాలను దత్తత తీసుకోవడం...ఒక ప్రాంతంలో, ఒక ఊరిలో కమ్యూనిటీ అవసరాలు తీర్చడం, అక్కడ వివిధ అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేలా తీర్చిదిద్దారు. కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి ఈ మూడో విధానం అమలు చేయాలని నిర్ణయించారు. మరోవైపు...పీ4కి భాగస్వాములుగా వ్యవహరిస్తున్న కేపీఎంజీ, మిలాప్, తమ్మడ, భవ్య, భార్గో, ప్రాజెక్ట్ డీప్ సంస్థలు మరింత కీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక బంగారు కుటుంబానికి అవసరమైతే ఒకరికి మించి మార్గదర్శులు సాయం అందించేలా చూడాలన్నారు.

## భారీ వర్షాలపై హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి అనిత సమీక్ష..








**అమరావతి,కలంకౌంటర్ :** వాయుగుండం పశ్చిమ బెంగాల్, ఆనుకుని ఉన్న బంగ్లాదేశ్ తీరాలను తాకే అవకాశం రానున్న 24 గంటల్లో పశ్చిమ బెంగాల్,ఉత్తర ఒడిశా, జార?ండ్ వైపుగా కదులుతుంది విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్, సిబ్బందితో ప్రస్తుత పరిస్థితులపై ఆరా. ఏపీ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి స్వయంగా పరిశీలించిన హోం మంత్రి అనిత. అత్యవసర సహాయక చర్యలకు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 ఆదివారం వరకు కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన రాయలసీమ, కోస్తాలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు తీరం వెంబడి గంటకు 40-60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం సముద్రం అలజడిగా ఉంటుంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తీరాల్లో అలలు 2.9 నుంచి 3.6 మీటర్ల ఎత్తులో ఎగసిపడే అవకాశం సోమవారం వం-కు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదు వర్షాలు, ఫ్లాష్ ఫ్లడ్ ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం..ప్రమాద హాట్ స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచన ఇరిగేషన్, ఆర్ & బి, పంచాయితీరాజ్ శాఖలతో నమన్వయ పరుచుకుని గండ్లు గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశం.

## ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల ఆల్కహాల్ దుర్వినియోగంపై ఉక్కుపాదం

**-పకడ్బందీగా ఎథనాల్ రవాణా పర్యవేక్షణ**



**విజయవాడ,కలంకౌంటర్ :** పరిశ్రమల కోసం ఉద్దేశించిన ఎక్స్ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ (ఇ ఎన్ ఏ ), రెక్టిఫైడ్ స్పిరిట్ (ఆర్ ఎస్ ), ఎథనాల్ దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు ప్రారంభించింది. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని డిస్టిలరీల అధికారులతో ప్రత్యేక హైబ్రిడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ కమీషనరేట్ నుండి నేతృత్వం వహించారు. పరిశ్రమలు, ఇతర అవసరాల కోసం ఉత్పత్తి అవుతున్న ఆల్కహాల్ పక్కదారి పట్టకుండా అన్ని డిస్టిల్లరీల వద్ద కఠిన నిఘా పర్యవేక్షణను అమలు చేయాలని జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. డిస్టిల్లరీల ప్రాంగణాల్లో పూర్తిస్థాయి భద్రత, నిఘా చర్యలు ఉండాలనీ, సీసీటీవీ కెమెరాలు నిరంతరంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. ఎటువంటి 'షాడో ఏరియా'లు

- 3లో







# నాడు సాయం పొందారు.. నేడు సాయం చేసేందుకు ముందుకొచ్చారు..

- P4 కార్యక్రమంలో భాగంగా ముందుకొచ్చిన యువ కెరటం
- మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన యువ పారిశ్రామికవేత్త సాత్విక్ మురారి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ప్రభుత్వ. అమలు చేసిన విదేశీ విద్య పథకంతో విదేశాల్లో చదువుకుని.. వ్యాపారవేత్తగా మారి మరికొందరికి చేదోడుగా నిలిచేందుకు ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విదేశీ విద్య ద్వారా ఐర్లాండ్ లో చదువుకుని, అక్కడే వ్యాపారం ప్రారంభించిన సాత్విక్ మురారి అనే యువ వ్యాపారవేత్త మంత్రి కొల్లు రవీంద్ర ని వారి క్యాంపు కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా సాత్విక్ మురారిని మంత్రి సన్మానించారు. పేద విద్యార్థులకు విదేశాల్లో చదువుకునేందుకు స్కాలర్ షిప్ అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సమాజానికి తోడుగా నిలవాలని ఆలోచన రావడం అభినందనీయం అన్నారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన P4 కార్యక్రమంలో భాగంగా పేదలకు తోడుగా నిలిచేలా యువత ముందుకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వం నుండి లబ్ధి పొంది స్థిరపడిన వారు, వ్యాపారవేత్తలు ఇలా ముందుకు వచ్చి పేదలకు తోడుగా నిలిస్తే.. పేదరికం లేని సమాజ స్థాపన అతి త్వరలోనే సాధ్యం అవుతుంది. ప్రతి ఒక్కరూ సాత్విక్ మురారిని ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు..

# ఇది న్యాయమా?

- నగర కార్పొరేషన్, కౌన్సిల్ పై జిల్లా కలెక్టర్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు దివి పోతురాజు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు దివి పోతురాజు శుక్రవారం జిల్లా కోర్టులోని మచిలీపట్నం న్యాయవాదుల సంఘం నందు నిర్వహించిన పాత్రికేయుల సమావేశం వివరాలు. స్వతంత్ర సమరయోధులు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మించే కన్వెన్షన్ హాల్, మ్యూజియం , లైబ్రరీ నిర్మాణమునకు నగర కార్పొరేషన్ కౌన్సిల్ ఎజెండాలో పెట్టి చర్చించమని హైకోర్టు వారు రిట్ పిటిషన్ నెంబర్, 33303/2023 నందు 25/4/2025 వ తేదీ న ఉత్తర్వులు ఇచ్చిన మున్సిపల్ అధికారులు, మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయ–ర్ , కౌన్సిల్ సభ్యులు ఎందుకు అలసత్వం వహిస్తూ ఉన్నా రో ప్రజలకు అర్థం కావడం లేదు అన్నారు. ప్రజల పోరాటాన్ని, అభిప్రాయాలను గుర్తించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులు, మచిలీపట్నం నగర కార్పొరేషన్ మేయర్, సభ్యులపై ఉంది అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, మచిలీపట్నం కేంద్రం గా ఆంధ్ర బ్యాంక్ స్థాపించి ఎంతోమంది కి ఉపాధి కల్పించిన పట్టాభి సీతారామయ్య కు సముచిత గౌరవం ఇవ్వవలసిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు. గత కొన్ని నెలలుగా రిట్ పిటిషన్ నెంబర్,33303/2023 నందు హైకోర్టు వారి ఉత్తర్వులను అమలు చేయని మున్సిపల్ అధికారులు, మచిలీపట్నం నగర కార్పొరేషన్ మేయర్, నగర కార్పొరేషన్ కౌన్సిల్ పై జిల్లా కలెక్టర్ వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని మచిలీపట్నం న్యాయ–వాదుల సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. మెజార్టీ ప్రజల అభిప్రాయం మేరకు ప్రజలందరికీ ఉపయోగపడే పట్టాభి స్మారక భవన నిర్మాణ అంశంపై మచిలీపట్నం నగర కార్పొరేషన్ అధికారులు, మేయర్, కార్పొరేటర్లు విలువ ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పసుమర్తి సూర్య ప్రకాష్, ఎం. నరేంద్రనాథ్, జి. వంశీకృష్ణ, పి. ప్రియా కత్, కె. రఘురాం, వై. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన అందిస్తున్న కూటమి పందిటి హరీష్



**పామూరు, కలంకౌంటర్ :** సూపర్ పాలనలో తొలడుగు కార్యక్రమాన్ని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పామూరు పట్టణంలో 272 బూత్ పరిధిలో కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు పందిటి హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని గూర్చి వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన కూటమి ప్రభుత్వాని కే సాధ్యపడుతుందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువనేత మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని అన్నారు. అమరావతి, పోలవరం అభివృద్ధి, రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను చూసి ప్రతిపక్షానికి ఏమి దిక్కు తోచక కూటమి ప్రభుత్వంపై బురద చల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ ఇన్చార్జ్ షేక్ చిన్న హాజరత్, టిడిపి నాయకులు సోమిశెట్టి శ్రీను బంకా యేసు తదితరులు పాల్గొన్నారు.

# బండ్లమ్మ సన్నిధిలో బగలాముఖి దీక్షలు ప్రారంభం









**చందోలు( బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** ప్రసిద్ధిగాంచిన చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖీ అమ్మవారి దేవస్థానంలో అర్ధమండల దీక్షగా శ్రీ బగలాముఖి అమ్మవారి దీక్ష కార్యక్రమములు ప్రారంభం అయిన సందర్భంగా 11 మంది దీక్షలు స్వీకరించి మాలాధారణ చేశారని ప్రతినిత్యం శ్రావణ మాసంలో అమ్మవారి దీక్షా మాలలు, వస్త్రములు, దేవస్థానం తరపున ఉచితముగా ఇవ్వబడును అని ఆసక్తి గల భక్తులు దేవస్థానం నందు తమ వివరములు ఇచ్చి దీక్షా స్వీకరణ చేయవచ్చునని కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 95% అమలు చేసాం - మంత్రి పార్థసారధి



**కందుకూరు, కలంకౌంటర్ :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను 95 శాతానికి పైగా అమలు చేశామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. శుక్రవారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తో కలిసి ఉలవపాడు మండలం భీమవరం గ్రామంలో మంత్రి పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన మంత్రికి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ఎమ్మెల్యే నాగేశ్వరరావు తో కలిసి మంత్రి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సుమారు పది లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరి ఆశీస్సులతో తమ ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఏ ఇంటికి వెళ్లినా ప్రజలందరూ తమ ప్రభుత్వ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. చిన్న చిన్న సాంకేతిక సమస్యలను కూడా సరిచేసి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, ఖజానా ఖాళీ చేసి లక్షల రూపాయలు అప్పును మిగిల్చి వెళ్లిందన్నారు. అయితే అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో గత సంవత్సర కాలంగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి కృషి చేశామన్నారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒక్కొకటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతుందన్నారు. ప్రతి ఇంట్లో కూడా తమ ప్రభుత్వ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం అవుతుందని చెప్పారు. అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన 1623 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం అన్నదాతలకు చెల్లించిందని చెప్పారు. మామిడి, పొగాకు రైతులకు అండగా నిలిచామన్నారు. ఇది రైతులు పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం మూసేసిన అన్నా క్యాంటీన్లను ప్రారంభించి పేదల ఆకలిని తీరుస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో 68 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంచి అందిస్తున్నామన్నారు. ఉచితంగా దీపం గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు రికార్డు స్థాయిలో తల్లికి వందనం నిధులను తల్లుల ఖాతాలకు జమచేసి ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకున్నట్లు చెప్పారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం హామీలు అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు



**అద్దంకి,కలంకౌంటర్ :** అద్దంకి పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త గార్లపాటి హనుమంతరావు పుట్టినరోజు సందర్భంగా అద్దంకి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జవ్వాజి నాగమల్లేశ్వరరావు ,ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సెక్రటరీ తమ్మన శ్రీనివాసరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మర్యాద పూర్వక కలయిక



**విజయవాడ,కలంకౌంటర్ :** రాష్ట్ర బిజెపి కార్యాలయంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి సీనియర్ నాయకులు ఏపీ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట మంగరాజు , బిజెపి సీనియర్ నాయకురాలు కామినేని జయశ్రీ , ఇటీవల ఢిల్లీ పర్యటనకు వెళ్లి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తో సమావేశమై రాష్ట్ర వ్యవహారాలపై చర్చించి బిజెపి రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్న మాధవ్ ని మంగరాజు , జయశ్రీ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతి ఒక్క విద్యార్థి రహదారి భద్రత పై అవగాహన కలిగి ఉండాలి - ఆర్టీవో టీవీ నాగ లక్ష్మి






**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టీ వీ యన్ లక్ష్మీ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణం లోని టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు రహదారి భద్రతపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టిఓ టి వి యన్ లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు రహదారి భద్రతపై అవగాహన కలిగిఉండవలెనని రహదారి భద్రత అంటే రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పాటించాల్సిన నియమాలు, సూచనలు అని, అదేవిధంగా విద్యార్థులు నిబంధనలను పాటిస్తూ మిగిలిన వారికి ఆదర్శంగా ఉండాలని యువత ఎక్కువగా ప్రమాదాలకు గురువుతున్నారని నిబంధనలు పాటించకపోవడమే అందుకు కారణమని పేర్కొన్నారు. చట్టాలు ఉన్నది ప్రజల రక్షణ కోసం గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని మోటర్ కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని విద్యార్థిని విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు మోటార్ వాహన తనిఖీ అధికారి జె. అనిల్ కుమార్ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని, ప్రమాదాలు జరగటానికి గల పలు కారణాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. సరైన భద్రత చర్యలు పాటించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని, రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు ఘనంగా తగ్గించవచ్చని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవడం అనేది చాలా మంచి ఉద్దేశమని ప్రతి ఒక్కరు కూడా విద్యార్థి దశ నుండే రహదారి భద్రత పై అవగాహన కలిగి ఉండి ప్రమాదాలు నివారణ తగ్గించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, రవాణా శాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె శివకుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com